www.quicktodaynews.com

# క్విక్ టుడే

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

సంపుటి -1 సంచిక - 146 మల్కాజిగిరి బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు -8 వెల రూ.3.00

### నిజానిజాలు వివరించేందుకే

## మేడిగడ్డ విజిట్

### ప్రాజెక్టు సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, క్విక్ టుడే : గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నిజానిజాలు ఇప్పటి ప్రభుత్వానికి తెలియజెప్పాలనే ఉద్దేశంతో తామంతా మేడిగడ్డ బ్యారేజీ పర్యటన చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రజల కష్టార్జితంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందని ఆరోపించారు. దాదాపు రూ.97 వేల కోట్లు ఖర్చు చేసినా కూడా.. ఆ ప్రాజెక్టు వల్ల 97 వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టు డిజైన్ నుంచి నిర్మాణం దాకా అన్నీతానై కట్టానని కేసీఆర్ చెప్పుకునేవారని గుర్తు చేశారు. అలాంటిది మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిని మూడు నెలలు అవుతున్నప్పటికీ కేసీఆర్ నోరు మెదపడం లేదని అన్నారు.మేడిగడ్డ బ్యారేజీ రిపేర్లకు పనికి రాదని అన్నారు. పూర్తిగా దాన్ని కూల్చేసి మళ్లీ నిర్మించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. దానికి రిపేర్లు కుదరబోవని.. నేషనల్ డ్యాం మిగతా..3లో

### నా కట్టే కాలే దాకా..


# తెలంగాణ కోసం కొట్లాడుతా

- కృష్ణ నది నీరు మన అందరి హక్కు
- 10 సంవత్సరాలు మీ దీవెనలతో పని చేశా
- నల్గొండ సభ కేంద్ర ట్రిబ్యునళ్లకు ఒక హెచ్చరిక
- అధికారం శాశ్వతం కాదు తెలంగాణ హక్కులు శాశ్వతం
- రైతుబంధు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం ఇది
- కాంగ్రెసొళ్లకు కావాల్సింది పైసలు, పైరవీలు, పదవులే
- మళ్లీ డబల్ స్పీడ్ తో మనమే అధికారంలోకి వస్తాం
- నల్లగొండ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్




నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (క్విక్ టుడే) : నా కట్టే కాలే వరకు తెలంగాణ కోసం కొట్లాడుతా అని,కృష్ణా నది నీరు మనందరి హక్కు అని, కృష్ణానది నీరు మనందరి జీవన మరణ సమస్య అని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కృష్ణా జలాల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో నల్లగొండ సభను మంగళవారం నల్లగొండలోని బైపాస్ రోడ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ 24 సంవత్సరాల నుండి పక్షిల తిరుగుతూ తెలంగాణ కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పని చేశానని అన్నారు. ఒకప్పుడు నల్లగొండ జిల్లాలోని మునుగోడు దేవరకొండ నియోజకవర్గలలో ఫ్లోరైడ్ తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కరించాలని ఆనాడు ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లిన కూడా సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. నేను నల్లగొండలో పెట్టిన సభ రాజకీయ సభ కాదని ఉద్యమ సభ అన్నారు. తెలంగాణ ప్రజలందరి బతుకులను మార్చే సభ ఇది అని అన్నారు. కృష్ణా జలాలు ఖమ్మం, నల్లగొండ, మహబూబ్నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అని అన్నారు. తెలంగాణ ప్రజల దీవెనలతో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలన చేసి 24 గంటలు కరెంటు ఇచ్చానని అన్నారు. నీళ్ల లేకపోతే మనకు బతుకు లేదని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభించబడిన భువనగిరి సమీపంలోని బస్వాపురం దేవరకొండ సమీపంలోని డిండి ప్రాజెక్టులు పూర్తి కావడానికి వచ్చాయని అని అన్నారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ పార్టీతో తెలంగాణ వచ్చిన తర్వాత బిజెపి పార్టీతో ఇక్కడ ప్రజల కోసం పోరాటాలు చేశానన్నారు. తెలంగాణ సమస్యల మీద కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు రాసినా స్పందించలేదన్నారు. కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్ కు అప్పగించడం రాష్ట్ర ప్రభుత్వానికి సరికాదని అన్నారు. ఇటీవల మిగతా..3లో

## జేఈఈ టాపర్ వీరే...



హైదరాబాద్, క్విక్ టుడే : దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లోని ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్ 2024 సెషన్-1 ఫలితాలు ఫిబ్రవరి 13న ఉదయం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ముఖ్యంగా 100 పర్సంటైల్ సాధించిన 23 మంది విద్యార్థుల్లో తెలంగాణ విద్యార్థులే అత్యధికంగా ఉన్నారు. తెలంగాణ నుంచి ఏడుగురు విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. ఆ తర్వాతి స్థానాల్లోఏపీ, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున; ఢిల్లీ, హర్యానా నుంచి ఇద్దరు చొప్పున; తమిళనాడు, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఒక్కరు చొప్పున 100 పర్సంటైల్ సాధించినవారిలో ఉన్నారు.

ఎన్టీఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్ పేపర్ -1 ఫలితాల్లో దేశవ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 శాతం స్కోరు సాధించగా.. ఇందులో 10 మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే ఉండటం విశేషం. వీరిలో ఇందులో, ఏపీ నుంచి ముగ్గురు విద్యార్థులు 100 పర్సంటైల్

### కేంద్రంపై మరోసారి

# రైతు ఉద్యమం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరు సాగించి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిన అన్నదాతలు.. ఇప్పుడు మళ్లీ అదే తరహా ఉద్యమానికి పూనుకున్నారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణాల మాఫీ తదితర డిమాండ్లతో అన్నదాతలు మంగళవారం చేపట్టిన చలో ఢిల్లీ మార్ ఉద్రిక్తంగా మారింది. పంజాబ్, హర్యానా నుంచి వేలాది మంది రైతులు ట్రాక్టర్లలో ఢిల్లీ వైపు కదలగా, వారిని అడ్డుకునేందుకు పోలీసులు పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేశారు. బారికేడ్లు బద్ధలు కొట్టి ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించడంతో పోలీసులు వారిపై బాష్పవాయు గోళాలను, జల ఫిరంగులను ప్రయోగించారు. లాఠీచార్జి చేశారు. దీంతో 65మందికి పైగా గాయపడ్డారు. మరోవైపు ఢిల్లీ సరిహద్దుల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. బహుళ అంచెల్లో బారికేడ్లు ఏర్పాటుచేశారు. భారీగా బలగాలను మోహరించారు. సింఘు, టిక్రి సరిహద్దులను మూసివేశారు. దీంతో ఢిల్లీ సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్ జామ్ అయింది.

పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో ఉద్రిక్తత

పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి మంగళవారం ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున రైతులు ట్రాక్టర్లలో ఢిల్లీ వైపు కదిలారు. వీరిని అడ్డుకునేందకు హర్యానా పోలీసులు సరిహద్దుల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. శంభు సరిహద్దు వద్ద రైతులు మెటల్ బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిపై డ్రోన్లతో టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. పోలీసులపై రాళ్లు రువ్వడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భాష్పవాయువును ప్రయోగించామని పోలీసుల తెలిపారు. జింద్ సరిహద్దులోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. రైతులపైకి పోలీసులు టియర్‌గ్యాస్, జలఫిరంగులను ప్రయోగించారు.

### ఓఆర్ఆర్ పై కారులో

## మెడికో ఆత్మహత్య

హైదరాబాద్, క్విక్ టుడే : హైదరాబాద్ లోని ఓఆర్ఆర్ పై కారులో ఓ మెడికో ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది. ఖమ్మం మమతా కాలేజీలో పీజీ చదువుతున్న రచనారెడ్డి (25).. ప్రస్తుతం బాచుపల్లిలోని మమతా కాలేజీలో ఇంటర్ షిప్ చేస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాద్ బీహెచ్ఈఎల్ లోని హెచ్ఐజీలో ఉంటున్నారు. కాగా, అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట ఓఆర్ఆర్ రింగ్ రోడ్డుపై కారులో ఆమె అపస్మారక స్థితిలో ఉండడాన్ని సోమవారం స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. వారు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని ఆమెను ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రచనారెడ్డి ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆమె పాయిజన్ ఇంజెక్షన్ తీసుకుని మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిశ్చితార్థం జరిగిన యువకుడితో మనస్పర్థల కారణంగానే మెడికో రచనారెడ్డి బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విచారణ సందర్భంగా ఆమె సోదరుడు చెప్పిన వివరాలు ఆధారంగా ఓ నిర్ధారణకు వచ్చారు. 'రచనారెడ్డి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావిస్తున్నాం. ఆమె కారులో కొన్ని ..3లో

### రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రైతుల ధర్నాపై కేంద్ర మంత్రి అర్జున్ ముండా




న్యూ ఢిల్లీ : పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వేలాది మంది రైతులు ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. కేంద్రమంత్రులతో అర్ధరాత్రి జరిగిన సమావేశం అసంపూర్తిగా మారడంతో పంజాబ్ నుంచి పెద్ద సంఖ్యలో రైతులు టెంట్లు, వంట సామగ్రి, ఇతర వస్తువులతో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ ముండా స్పందించారు. ఈ విషయంలో సంప్రదింపులు అవసరమని, ఇందుకోసం రాష్ట్రాలతో మాట్లాడాలన్నారు. చర్చలకు, పరిష్కారాలను కనుగొనేందుకు తమకు ఓ వేదిక అవసరమన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని, రైతు సంఘాలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.వాతావరణాన్ని చెడగొట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వానికి సమాచారం అందిందని.. దాన్ని నివారించాలని రైతులకు చెప్పాలనుకుంటున్నానన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని.. కొన్ని అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. తాము కొన్ని సమస్యలకు పరిష్కారాలను వెతుకుతున్నామన్నారు. అయితే, గతంలో వ్యవసాయ చట్టాలను తీసుకురాగా ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేంద్రం చట్టాలను వెనక్కి తీసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చింది. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు సమస్యల పరిష్కారానికి ముందుకురాకపోవడంతో మరోసారి సంయుక్త కిసాన్ మోర్చా మరోసారి ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చింది.రైతులు కనీస మద్దతు ధర () చట్టంతోపాటు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు, రైతు, వ్యవసాయ కూలీలకు పెన్షన్, రుణమాఫీ, పోలీసులు నమోదు చేసిన కేసులు ఉపసంహరణ, లఖింపూర్ ఖేరి ఘటనలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎస్‌కేఎం డిమాండ్ చేస్తున్నది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం రైతుల ప్రతినిధులతో భేటీ అయ్యారు.

## రైతుల దుస్థితికి కాంగ్రెస్సే కారణం

**అన్నదాతలు ఏ పార్టీకి అనుకూలం కాదన్న రైతు సంఘం నేత**

**ఇది కేవలం అన్నదాతల సమస్య కాదు.. 140 కోట్ల దేశ పౌరులందరి సమస్య**

**పంజాబ్ కిసాన్ సంఘర్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పాంథం**



న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 13 : తమ ఆందోళనకు కాంగ్రెస్ మద్దతు ఉందన్న వార్తలను పంజాబ్ కిసాన్ సంఘర్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పాంథర్ తోసిపుచ్చారు. బీజేపీ తరహాలోనే కాంగ్రెస్ సైతం రైతాంగ దుస్థితికి బాధ్యత వహిస్తుందని స్పష్టం చేశారు. సాగు చట్టాలను తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, రైతులు ఏ పార్టీ పట్ల సానుకూలంగా లేరని అన్నారు. రైతులు చేపట్టిన ఛలో ఢిల్లీ కోసం మంగళవారం దేశ రాజధానికి బయలుదేరుతూ సర్వన్ సింగ్ మీడియాతో మాట్లాడారు.తాము రైతుల గళం వినిస్తామని, తాము సీపీఐ, సీపీఎం సహా ఏ పార్టీ పక్షం కాదని, తాము రైతులు, రైతు కూలీలమని తమ డిమాండ్లపై పోరుబాట పట్టామని సింగ్ స్పష్టం చేశారు. ఇది కేవలం అన్నదాతల సమస్య కాదని, జర్నలిస్టులు, ఎన్ఆర్ఐలు, మేధావులు సహా 140 కోట్ల దేశ పౌరులందరిదీ ఈ ఉద్యమమని పేర్కొన్నారు.రైతుల నిరసనలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, చర్చలకు తాము సిద్ధమేనని, ప్రభుత్వం చర్చలకు సిద్ధమైతే ఏ క్షణమైనా చర్చించవచ్చని, అయితే తమ నిరసనలను జాప్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన ఆరోపించారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని తాము కోరుతుండగా, దీనిపై కమిటీ వేస్తామని కేంద్ర మంత్రి చెబుతున్నారని అన్నారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో హరియాణ, పంజాబ్ రాష్ట్రాల్లోని గ్రామాల్లో ప్రజలను పోలీసులు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### అబుదాబిలో హిందూ

# మందిరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అరబ్‌లో ఘన స్వాగతం లభించింది. రెండు రోజుల పాటు అబూదాబిలో పర్యటిస్తారు మోదీ. యూఏఈ రాజు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ భారత ప్రధానికి ఘనస్వాగతం పలికారు. రెండు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. యూఏఈతో భారత్‌కు ఎంతో అనుబంధం ఉందన్నారు మోదీ. భారత్ నుంచి బయలు దేరి యూఏఈ వెళ్లిన ప్రధాని మోదీకి షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహాన్ స్వాగతం పలికి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో అరబ్ సైన్యం సమర్పించిన గౌరవ వందనాన్ని ప్రధాని స్వీకరించారు. సోదరా అంటూ అధ్యక్షుడిని సంబోధించిన ప్రధాని మోదీ, తనకు అందించిన స్వాగతానికి అభినందనలు తెలిపారు. గడిచిన ఐదు నెలల్లో తాను ఆయనను కలవడం ఇది ఏడోసారని గుర్తు చేశారు. యూఏఈకి రావడం సొంతింటికి వచ్చినట్టుగా, కుటుంబసభ్యులను కలిసినట్టుగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. భారత్- యూఏఈ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని మోదీ అన్నారు. జాయెద్ చొరవ వల్లే అబూధాబిలో హిందూ దేవాలయం రూపుదిద్దుకుందని మోదీ కొనియాడారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం కొత్త పుంతలు తొక్కుతుందని అన్నారు. ఈ సందర్భాంగా రెండు దేశాల అధికారులు రెండు దేశాధినేతల సమక్షంలో ఒప్పందాలను మార్చుకున్నారు. మోదీ గౌరవార్థం జాయెద్ స్టేడియంలో అహ్లాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భారతీయ సాంస్కృతిక కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. భారత్ నుంచి పలు రాష్ట్రాలకు చెందిన కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రవాస భారతీయులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పర్యటనకు బయలుదేరే ముందు, ప్రధాని ఒక ప్రకటనను విడుదల చేశారు. ఇందులో మోదీ భారతదేశం-యుఎఇ, భారతదేశం-ఖతార్ మధ్య సంబంధాల గురించి వివరించారు. ఈ రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోదీ

క్విక్ టుడే
తెలుగు దినపత్రిక



## 16న దేశవ్యాప్త సమ్మెకు జంట కార్పొరేషన్ల కమిషనర్లకి నోటీస్



మేడిపల్లి, క్విక్ టుడే : ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో కార్మికులు పాల్గొంటారని రాష్ట్ర మున్సిపల్ నాయకులు కల్లూరి జయచంద్ర, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్ ఆధ్వర్యంలో కమిషనర్లను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు మున్సిపల్ ఆఫీసులో కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలకు, అనుబంధ యూనియన్ గా ఉన్న మేము జాతీయ సమ్మెతో పాటు, గ్రామీణ బంద్‌లో భాగస్వాములమవుతామని తెలియజేస్తూ పారిశ్రామిక విధానాల చట్టం 1947 సెక్షన్- 22, సబ్ సెక్షన్-(1) అనుసరించి. ఈ సమ్మె నోటీసు ఇస్తున్నామని తెలియజేస్తున్నాం. 2024 ఫిబ్రవరి 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ ఉద్యోగస్తులు, కార్మికులు మొత్తం పాల్గొంటారని తెలియజేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## ఛలో నల్లగొండ సభకు తరలివెళ్లిన మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

పీర్జాదిగూడ, క్విక్ టుడే : పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి సమక్షంలో చలో నల్లగొండ సభకు భారీగా తరలి వెళ్లారు. మంగళవారం చెంగిచర్ల చౌరస్తా నుంచి బస్సుల్లో పెద్ద ఎత్తున బయలుదేరారు. మేయర్ వెంట వెళ్లిన వారిలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.




## కుర్చీలో కేసీఆర్ ఫొటో పెట్టి
# కాంగ్రెస్ నేతల నిరసన

**ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని అభివృద్ధి చేస్తానని కేసీఆర్ మోసం చేశారని ఆరోపణ**

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దాల హామీలపై కాంగ్రెస్ పార్టీ నిజాల నివేదిక**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 ( క్విక్ టుడే) : కుర్చీ వేసుకుని నల్లగొండని అభివృద్ధి చేస్తానని కేసీఆర్ మాయమాటలు చెప్పి నల్గొండ ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కెసిఆర్ నల్లగొండ లో బహిరంగ సభకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో కుర్చీ లో కేసీఆర్ ఫోటో పెట్టి కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. నల్గొండలో అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఏ ముఖం పెట్టుకొని నల్గొండ సభకు వస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు క్షమాపణలు చెప్పి నల్గొండ



సభలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా ప్రజలకు కేసిఆర్ తీవ్ర అన్యాయం చేశారని, అభివృద్ధి చేస్తానని వివిధ సభలలో హామీలు ఇచ్చి మర్చిపోయారని ఆరోపించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సాగు తాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం చేశారంటూ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రజలకు వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలు క్లాక్ టవర్ సెంటర్లో కూచివేసి కుర్చీలో గులాబీ కండువా కప్పి కెసిఆర్ ఫోటోలు పెట్టి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప, యూత్ కాంగ్రెస్ నల్గొండ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

**కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలి**

**టీడీపీ నల్లగొండ నియోజకవర్గం ఇన్చార్జి ఎల్వీ యాదవ్**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(క్విక్ టుడే) : కేంద్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నందున కార్మికులకు భద్రత లేకుండా పోయిందని, ప్రైవేట్ పరం మానుకోవాలని టిడిపి నల్లగొండ నియోజకవర్గం ఇన్చార్జి ఎల్వి యాదవ్ కోరారు. ఫిబ్రవరి 16 న నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ రఫిక్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్ వి యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నందున కార్మికులకు భద్రత లేకుండా పోయిందని కార్మికులకు నష్టం జరుగుతోందని సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు ఉన్నదాన్ని అని రంగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలలో విస్తరించాలని అదేవిధంగా రైతాంగ పనులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్



విధానం రద్దుచేసి పర్మినెంట్‌గా ఉద్యోగులను నియమించాలని ఆయన కోరారు. అన్ని రంగాల్లో ఉన్న కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ అధికార ప్రతినిధి కూరెళ్ళ విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి గోగుల నాగరాజు, నాయకులు జంపాల చంద్రశేఖర్, భూతం వెంకటయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి



నల్లగొండ, ఫిబ్రవరి 13,(క్విక్ టుడే) : నల్లగొండ మండల పరిధిలోని చర్లపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందాడు. ఈ విషాద ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. చర్లపల్లి బైపాస్ వద్ద మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ నేపథ్యంలో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు వెళ్తున్న నెంబర్ లేని కారు విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు కిషోర్ ను ఢీకొట్టి పల్టి కొట్టింది. ఈ ప్రమాదంలో నార్కట్ పల్లి పీఎస్ లో పని చేస్తున్న హోంగార్డు కిషోర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో హోంగార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్గొండ రూరల్ ఎస్ఐ శివ తెలిపారు.

## వేయి స్థంభాల గుడి పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వరంగల్, క్విక్ టుడే : వేయి స్తంబాల గుడి మండపం పనులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. తరువాత రు మీడియా తో మాట్లాడారు. హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీ రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తయ్యాయి. కొన్ని స్తంభాలను కొత్తగా నిర్మించడం జరిగింది. ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తాం. తెలంగాణలో రామప్ప దేవాలయాన్ని రూ. 60 కోట్లతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నాం. దేవాలయంలో ధ్వంసమైన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవుతోంది. వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నాం. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ హౌస్ లు, బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించాం. ములుగులో సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

## సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్క్‌ను
# సందర్శించిన కలెక్టర్ గౌతమ్

పీర్జాదిగూడ, క్విక్ టుడే : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నమ్య కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ నగర పరిధిలో తడి, పొడి, హానికారక చెత్తను ఇండ్ల వద్దనే వేరు చేసి సేకరించడంతో పాటు సేకరించిన చెత్తను తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును, పొడి చెత్త ను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగించే విదానాన్ని కలెక్టర్ కు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బ్రికెట్, స్క్విజింగ్ మిషన్ల విధానం ఇతర మున్సిపాలిటీలు కూడా అనుసరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో హసీన, మేనేజర్ జ్యోతి, ఏఈ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





క్విక్ టుడే
తెలుగు దినపత్రిక



### కేసీఆర్ గో బ్యాక్...

# కేటీఆర్ బస్సుపై కోడి గుడ్లతో దాడి



నల్లగొండ. ఫిబ్రవరి 13 (క్విక్ టుడే) : నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన సభతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ వాళ్లు ఏకంగా క్లాక్ టవర్ సెంటర్‌లో కుర్చీ వేసి దానిపై కేసీఆర్ ఫోటో పెట్టి ఎల్ఈడీ స్క్రీన్‌లో గత పది సంవత్సరాలుగా నల్లగొండకు చేసిన అన్యాయం మీద మాట తప్పిన అంశాల మీద ప్రసారం చేశారు. అలాగే కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ క్షమాపణలు చెప్పి సభ నిర్వహించాలి అని తెలిపిన విషయం అందరికి తెలిసిందే. ఆ తర్వాత 2 గంటల నుంచి మాజీ సీఎం కేసీఆర్ సభ నల్లగొండలో ఉండటం వల్ల నల్లగొండ పట్టణంలోని గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసానికి వచ్చిన కేటీఆర్, హరీష్ రావు అలాగే మాజీ మంత్రులకి అలాగే మాజీ ఎమ్మెల్యే లకు, ప్రస్తుత ఎమ్మెల్యేలకు భోజనం ఏర్పాటు చేశారు. అది పూర్తి చేసుకుని సభా స్థలికి బస్సులో వెళ్తున్న సమయంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు హోటల్ మనోరమ ముందు శ్రీ లక్ష్మి కాలనీ కి రాగానే ఒక్కసారిగా హఠాత్తుగా బస్సుకు అడ్డంగా వెళ్లారు. కేసీఆర్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నల్లటి దుస్తులు ధరించి కోడిగుడ్లతో దాడి చేశారు. అంతలో తేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ఆందోళన కారులను స్టేషన్‌కు తరలించారు.

### జేఈఈ మెయిన్ లో సత్తా చాటిన

# ఎస్ఆర్ నల్గొండ విద్యార్థులు




నల్లగొండ. ఫిబ్రవరి 13(క్విక్ టుడే) : కళాశాల స్థాపించిన నాటి నుంచి పోటీ పరీక్ష ఏదైనా అన్నింటా మెరుగైన ఫలితాలు సాధిస్తున్న ఎస్ ఆర్ నల్లగొండ విద్యా సంస్థలు ఈసారి జేఈఈ మెయిన్ సెషన్ -1 లో కూడా సత్తా చాటింది. తాజాగా సోమవారం విడుదలైన జేఈఈ సెషన్ -1 ఫలితాల్లో ఎస్ ఆర్ నల్గొండ సెకండ్ ఇయర్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి విజయ పరంపరను కొనసాగించారు. కళాశాలకు చెందిన బొల్లా అక్షత రెడ్డి 94.09 పర్సంట్ సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అదే విధంగా మంచుకొండ వైశాలి 92.96, జీడిమాదల వర్ష 88.58, వీరమళ్ళ యోగేష్ 84.61, భూషిపాక సౌదామిని 80.55 పర్సంటైల్ పొంది అత్యున్నత ప్రతిభ కొనసాగించారు. వీరిని మంగళవారం ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదా రెడ్డి, డైరెక్టర్ సంతోశ్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 42 మంది విద్యార్థులు మెయిన్ పరీక్ష రాయగా అందులో 25 మంది విద్యార్థులు అడ్వాన్ పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు. పోటీ పరీక్ష ఏదైనా ఎస్ఆర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ మేనేజ్మెంట్ సలహాలు, సూచనలు తో పాటు ఉత్తమ అధ్యాపక బృందం, క్రమ శిక్షణ కలిగిన విద్యార్థుల వల్లే ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయన పుష్పగుచ్ఛమ్ ఇచ్చి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు రాజశేఖర్ రెడ్డి, కమలాకర్ అరుణ్ కుమార్, ఏఓ సరితా రెడ్డి, అధ్యాపకులు నాగేశ్వర్ రావు, నాగబాబు, ప్రవీణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### నా కట్టే కాలే దాకా..

# తెలంగాణ కోసం కొట్లాడుతా

రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం ఉంటేనే బాగుండేదని అంటున్నాడని అన్నారు. ఎంతమంది త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ గూర్చి ఒక మంత్రి ఈ విధంగా మాట్లాడడం సరికాదు అన్నారు. తెలంగాణ కోసం శ్రీకాంత్ చారి బలిదానం చేసుకున్న సంగతి మీకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నల్గొండ సభ కేంద్రంలోని ట్రిబ్యునల్లకు ఒక హెచ్చరిక లాంటిదని అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు పదవులు కావాలని ప్రజాసమస్యలు కాదని అన్నారు. పోరాటాలకు మనం సిద్ధంగా ఉండాలని అప్పుడే మన హక్కులు కాపాడుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక మంచి పని చేయలేదని ఒక మంచి మాట మాట్లాడలేదని కేసీఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని తెలంగాణ హక్కులు మాత్రం శాశ్వతం అన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండలో నిర్వహిస్తున్న సభను చూసి బడ్జెట్ సమావేశాలను పక్కకు పెట్టి కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్ పై తీర్మానం చేశారన్నారు. నల్లగొండ జిల్లా దామర చర్ల లో 4వేల మెగావాట్ల పవర్ ప్లాంట్ ప్రారంభించామని ప్రస్తుతం అది 80 శాతం పూర్తి అయ్యిందని అన్నారు. రామగుండంలో ఎన్టిపిసిని నిర్మించుకున్నామని అన్నారు. రైతులకు రైతుబంధు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉందన్నారు. కాంగ్రెస్ వాళ్లకు కావాల్సినవి పైసలు పైరవీలు పదవులు మాత్రమే అని అన్నారు. మేడిగడ్డ కు తమ పార్టీ ఆధ్వర్యంలో కూడా అందరిని తీసుకెళ్తామని, మేము కూడా చరిత్ర చెబుతామని అన్నారు. మేడిగడ్డ వద్ద ఒకటి రెండు పిల్లర్లు కుంగ గానే మొత్తం ప్రాజెక్టులన్ని కుంగినట్లు కాంగ్రెస్ వాళు మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో పట్టిన కడెం ప్రాజెక్టు మూసి ప్రాజెక్టుల గేట్లు కూడా కొట్టుకుపోయాయని అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు నదులపై వాటి నీటిపై అవగాహన లేదని అడిగితే తాను చెప్పే వాడినని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయానికి మీటర్లు పెడతానంటేనే తాను దానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. మళ్లీ డబల్ స్పీడ్ తో మళ్ళీ అధికారంలోకి వస్తామన్నారు. వరి పంట మంచిగా పండితే 500 రూపాయలు బోనస్ తీసేస్తామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు ఇది సరికాదని అన్నారు. కృష్ణ గోదావరి జలాలలో సంపూర్ణ వాటా తెలంగాణకు వచ్చేవరకు పోరాటం చేస్తామన్నారు . రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే నది జలాల విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ బహిరంగ సభలో టిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, లోక్సభలో పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కౌశిక్ రెడ్డి, పద్మారావు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్ కంచర్ల భూపాల్ రెడ్డి భాస్కరరావు పాల్గొన్నారు.

### 16 న దేశ వ్యాపిత సమ్మెను

# జయప్రదం చేయండి



నల్లగొండ, ఫిబ్రవరి 13(.క్విక్ టుడే) : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. మంగళ వారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లు నల్లగొండ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిందని ఈ10 సంవత్సరాల కాలంలో కార్మికులకు కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం హామీని అమలు చేయలేదని అన్నారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని,కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో భారత్ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు,ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపురిత హామీలు ఇచ్చిన ఏమి ఒరగలేదని అన్నారు, బీజేపీ హయాంలో నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని,కార్మికుల వేతనాలు 20% తగ్గిపోయాయని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు పదివేల రూపాయల పెన్షన్ అందించాలని.ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ పట్టణాలకు విస్తరించాలని స్కీం వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26 వేలు, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికుల సమగ్ర సంక్షేమ చట్టం, బోర్డును తేవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కాంట్రాక్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న కార్మికులు అందరూ విధులు బహిష్కరించి స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పానేమ్ వెంకటరావు జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లెనిన్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాసాని వెంకటయ్య జిల్లా నాయకులు గుండె రవి, నారాయణ శ్రీనివాస్ సుధాకర్ శ్రీను రమేష్ యాదయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

### ఓఆర్ఆర్ పై కారులో

# మెడికో ఆత్మహత్య

ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నాం. ఇటీవలే ఆమెకు ఓ యువకునితో ఎంగేజ్ మెంట్ జరిగింది. ఈ మార్చిలో వివాహం జరిపించేందుకు పెద్దలు నిర్ణయించారు. అయితే, నిశ్చితార్థం జరిగిన యువకుడితో ఆమెకు మనస్పర్థలు వచ్చినట్లు తెలుస్తోంది. పూర్తి కారణాలు ఫోరెన్సిక్ నివేదికలో తేలుతాయి.' అని అమీన్ పూర్ సీఐ తెలిపారు.అటు, తన చెల్లి గత కొంతకాలంగా డిప్రెషన్ లో ఉందని.. చాలాసార్లు నచ్చచెప్పామని ఆమె సోదరుడు తెలిపారు. తమ పేరెంట్ కూడా కౌన్సిలింగ్ ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం, పటాన్ చెరు ప్రభుత్వాసుపత్రిలోనే రచనారెడ్డి మృతదేహం ఉంది. అలాగే, ఆమె మృతిపై ఇప్పటి వరకూ కూడా తల్లిదండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. దీంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.మరోవైపు, హైదరాబాద్ కేపీహెచ్ బీ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో ఓ సాఫ్ వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భువన్ అనే సాఫ్ వేర్ ఇంజినీర్ వసతిగృహంలో ఉరి వేసుకుని ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఇలా చేసినట్లు తెలుస్తోంది. మృతుడు టీసీఎస్ లో పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జేఈఈ టాపర్ వీరే...

పర్సంటైల్ స్కోరు సాధించారు.

100 పర్సంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రాలవారీగా

తెలంగాణ - 7
హర్యానా - 2
ఆంధ్రప్రదేశ్ - 3
తమిళనాడు - 1
ఢిల్లీ - 2
మహారాష్ట్ర - 3
రాజస్థాన్ - 3
గుజరాత్-1
కర్ణాటక - 1

జేఈఈ మెయిన్-2024 సెషన్-1 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ() మంగళవారం (ఫిబ్రవరి 13న) ఉదయం విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ నమోదు చేసి స్కోర్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు మ్యాథమెటిక్, ఫిజిక్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో పర్సంటైళ్లతో పాటు మొత్తం జేఈఈ మెయిన్ పర్సంటైల్ కూడా తెలుసుకోవచ్చు. ఈ ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన సెషన్-1 తుది కీని ఎన్‌టీఏ ఫిబ్రవరి 12న మధ్యాహ్నం విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రాథమిక కీ, తుది కీ మధ్య మార్పులు చోటుచేసుకున్నాయి. మొత్తం 17 ప్రశ్నలకు కీ మారగా గణితంలో 3 ప్రశ్నలు (రెండు ప్రశ్నపత్రాలు), రసాయనశాస్త్రంలో 3 ప్రశ్నల (3 ప్రశ్నాపత్రాలు)ను తొలగించారు.జేఈఈ మెయిన్ చివరి విడత (సెషన్-2) ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య నిర్వహించనున్నారు. గతంలో ఒకేసారి రెండు విడతలకు దరఖాస్తు చేసిన వారు మళ్లీ ఇప్పుడు చేయాల్సిన అవసరం లేదని తెలిపింది. మార్చి 2న అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ చివరి విడత పూర్తయ్యాక.. రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి (రెండు విడతలు రాస్తే) తీసుకొని ర్యాంకును కేటాయిస్తారు. తొలి విడత పేపర్-1కు దేశవ్యాప్తంగా 11,70,036 మంది విద్యార్థులు (95.8 శాతం) హాజరయ్యారు. మొత్తం 12,21,615 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎన్ఐటీల్లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (బీఆర్), బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ (బీప్లానింగ్) సీట్ల భర్తీకి జనవరి 24న నిర్వహించిన పేపర్-2 పరీక్షకు 74,002 మంది దరఖాస్తు చేసుకోగా.. 55,493 (75 శాతం) మంది హాజరయ్యారు.ఇక జేఈఈ మెయిన్ సెషన్-2 రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. విద్యార్థులు మార్చి 2న రాత్రి 11 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. అయితే రాత్రి 11.50 గంటల వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంది. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే 011-40759000/011-69227700 ఫోన్ నెంబర్లు లేదా ఈమెయిల్: .. ద్వారా సంప్రదించవచ్చు.

### బోడుప్పల్‌లో భూకబ్జాలపై

# కలెక్టర్ కు ఫిర్యాదు

- బోడుప్పల్‌లో పర్యటించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్
- చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన గౌతమ్
- కలెక్టర్‌కు క్షుణ్ణంగా వివరించిన ప్రజా సంఘాలు
- కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి ఎమ్మార్వో హసీనా అధికారులు హాజరు





మేడ్చల్, బోడుప్పల్, క్విక్ టుడే : బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని రా చెరువు ను సందర్శించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, కమిషనర్ జీ వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మార్వో హసీనా, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు.ఈమేరకు క్షుణ్ణంగా జరిగే అక్రమాల మీద దాని తాలూకు పొంచి ఉన్న ప్రమాదం గురించి కలెక్టర్ కు వివరించడం జరిగింది.వివరించిన అంశాలు.. 1)తూము కాలువలను కబ్జా చేసి లేఔట్ చేసిన విధానం,2) బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ లో జరిగే అక్రమాల గురించి,3)ప్రభుత్వ భూములలో బై నెంబర్ లతో కబ్జాల గురించి,4) రా చెరువు, అన్మాస్ కుంట,సుద్ద కుంటలలో ముదిరాజ్ లకు జరిగే అన్యాయం గురించి,5) టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ వాళ్ళ అలసత్వం గురించి,6) అకాల వర్షాల వళ్ళ రా చెరువు నిండితే చాలా కాలనీలు నీట మునిగితే జరిగే విపత్తు గురించి.. తదితర అంశాలు కలెక్టర్ గౌతమ్ కు వివరించడం జరిగింది. అన్ని అంశాలు విన్న అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. అనంతరం కలెక్టర్ కి పైన పేర్కొన్న అంశాల తాలూకు పత్రాలను అందించి, తగిన న్యాయం చేయవసిందిగా కోరినట్లు బోడుప్పల్ కార్పొరేషన్ ముదిరాజ్, మత్స్యకార సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు.

### నిజానిజాలు వివరించేందుకే

# మేడిగడ్డ విజిట్

సేఫ్టీ అథారిటీనే అభిప్రాయపడిందని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ఎక్‌లో పోస్ చేశారు. తెలంగాణ ప్రజల కష్టార్జితంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైంది. రూ.97 వేల కోట్లు వ్యయం చేసి, 97 వేల ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రాజెక్టు డిజైన్ నుండి నిర్మాణం వరకు అన్నీతానై కట్టానని చెప్పిన కేసీఆర్, మేడిగడ్డ కూలి నెలలు గడుస్తున్నా నోరు విప్పడం లేదు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులకు పనికి రాదు. పూర్తిగా పునర్ నిర్మాణం చేయాల్సిందేనని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో వాస్తవాలు తెలంగాణ సమాజానికి తెలిపే ప్రయత్నం ప్రజా ప్రతినిధుల నేటి మేడిగడ్డ పర్యటన. కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వానించాం. బీఆర్ఎస్ తో పాటు వారి చీకటి మిత్రులు బీజేపీ శాసన సభ్యులు మేడిగడ్డకు రావడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు..

చంద్రశేఖర్ రావుకు ఏటీఎంలా మారిందని ప్రధాని మొదలు గల్లీ లీడర్ వరకు లొల్లి చేసే బీజేపీ నాయకులు.. వాస్తవాలు చూడడానికి క్షేత్రస్థాయికి రావడం లేదు. అన్నీ పార్టీల శాసన సభ్యులు ఒకవైపు ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం ఒకటిగా మరొకవైపు ఉన్నాయి. మేడిగడ్డ పర్యటనతో తెలంగాణ సమాజం తొమ్మిదిన్నరేళ్లు కేసీఆర్ పాలనలో విధ్వసమైన జలదృశ్యాన్ని కళ్లారా చూడబోతోంది అని రేవంత్ రెడ్డి ఎక్ లో పోస్ చేశారు.